క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ముగ్గురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం ఆ గ్రామంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వారికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, నాయకులు మర్రి రమేష్, ఉయ్యాల నరేష్, దోటి భిక్షం, కంచర్ల జన్నారెడ్డి, నకిరేకంటి వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా చిట్యాల మండలంలో 21 మందికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎంపీపీ కొలను సునీత అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

నార్కట్‌పల్లి : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ బొడిగె రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి పట్టణంలోని ప్రధాన వీధులు, రహదారులు, ఫ్లైఓవర్ సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఏఎస్‌ఐ నర్సిరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ సురేందర్, రమేష్, ప్రసాద్‌రావు, సిబ్బంది నిమ్మనగోటి సైదులు, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, శివశంకర్, తిరుమలేష్, గిరిబాబు ఉన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం బహూకరణ



శివాజీ విగ్రహం అందజేస్తున్న దశరథ గౌడ్

నల్లగొండ టూటౌన్ : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర దశరథ గౌడ్ శనివారం ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్‌కు మినీ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని బహూకరించారు. మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన ప్రత్యేకమైన విగ్రహాన్ని క్లబ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం బొమ్మపాల గిరిబాబు, ఫుట్‌బాల్ కోచ్ మద్ది కరుణాకర్‌ను సత్కరించి, స్వామి వివేకానంద పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో పాల వెంకటేష్, బుర్ర నిఖిత్ గౌడ్, సింగారం మహేష్, సింగారం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

కట్టంగూర్ : మండలంలోని భాస్కర్లబాయి గ్రామంలో శనివారం ఓ వానరం అనారోగ్యంతో మృతి చెందగా.. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు దానికి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చినపాక పరుశురాములు, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, ఉపసర్పంచ్ కత్తుల జ్యోతిదేవేందర్, గదపాక కన్నయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

జర్నలిస్టు మృతి



హరికుమార్ (ఫైల్)

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నీల హరికుమార్ (52) శనివారం మృతి చెందాడు. మధ్యాహ్నం ఆయనకు ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం నల్లగొండకు తీసుకెళ్లారు. అప్పటికే హరికుమార్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఎస్‌ఐ సైదులు అన్నారు. కందర్‌క్షీణిత వ్యాధిగ్రస్తుల కోసం దివీస్ పరిశ్రమ ఉద్యోగులు సమకూర్చిన నిత్యావసర సరుకులను శనివారం ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకుసాగాలన్నారు. ప్రతిఒక్కరూ దివ్యాంగులకు తమవంతు చేయూత అందించాలని సూచించారు. కార్యక్రమంలో దివ్వెల నాగేశ్వర్‌రావు, రామకృష్ణ, కృష్ణంనాయుడు, చిన్నబాబు, శివరాం, తాతారావు, దుర్గారావు, సురేష్, ప్రసాద్, భుజంగరావు, లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

భోగి సందడి



రామగిరి (నల్లగొండ): భోగి వేడుకలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి (నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని వీటి కాలనీలో ఉన్న ఎమ్మెల్యే నివాసం వద్ద శనివారం భోగి వేడుకలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులతో కలిసి భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బిఆర్‌ఎస్ పట్టణ కార్యదర్శి భోనగిరి దేవేందర్, సందినేని జనార్దన్‌రావు, గున్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, దుబ్బ రూప, చక్రవర్తి, పాలకూరి యాదయ్య, వీరాచారి వీరమల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ నివాసం వద్ద భోగి వేడుకలు నిర్వహించారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు, వీటీకాలనీవాసులు, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పలు పార్టీ నాయకులతో కలిసి భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్, ఐఎమ్‌ఏ సభ్యులు డాక్టర్ పుల్లారావు, డాక్టర్ అనిత, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, బొజ్జ నాగరాజు, గుర్రం వెంకన్న, బండారు శ్రీనివాస్, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు. నల్లగొండ పట్టణంలోని పూజిత అపార్టుమెంట్‌లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. వాసవి క్లబ్ నల్లగొండ గ్రేటర్, వాసవి క్లబ్ వనిత నల్లగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్, రామగిరి, బస్టాండ్ వద్ద పతంగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండారు వెంకన్న, వాసవి క్లబ్ నల్లగొండ గ్రేటర్ సభ్యులు వనం గోపికిషన్, తేలుకుంట్ల వెంకన్న, గుబ్బ సత్యనారాయణ, వాసవి క్లబ్ వనిత నల్లగొండ గ్రేటర్ సభ్యులు వనం శోభారాణి, దుబ్బ లింగావతి, పెట్నకోట హరిత, బండారు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

భోగి వేడుకల్లో పాల్గొన్న చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నల్గొండ పట్టణంలోని నాగార్జున కాలనీలో శనివారం నిర్వహించిన భోగి వేడుకల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నాంపల్లి మనోహర్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, సోమయ్య, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు



నల్లగొండలో ముగ్గు వేస్తున్న మహిళ

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని వేంకటేశ్వర, ఐశ్వర్య సాయి, శివాలయం, గీతా మందిరం, కనకదుర్గ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు మహిళలు చిన్నారులపై భోగి (రేగు) పండ్లు పోసి ఆశీర్వదించారు.

గ్రామాల్లో ముగ్గుల పోటీలు

మర్రిగూడ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మర్రిగూడ, కుదాభక్షుపల్లి, శివన్నగూడ గ్రామాల్లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతోపాటు పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, రాపోలు యాదగిరి, మిర్యాల రఘురాములు, పగడాల శంకర్, సర్పంచ్‌లు చిట్యాల సబితాయాదగిరిరెడ్డి, నల్ల యాదయ్య, సుధాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

చిట్యాల : చిట్యాలలో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, నాయకులు పాల్గొన్నారు.

భీమారంలో ముగ్గుల పోటీలు

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ తల్లిదండ్రులు అంతయ్య- ఎలమంచయ్య జ్ఞాపకార్థం శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విజేతలకు ఉపసర్పంచ్ స్వప్న బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్లు పజ్జూరు విష్ణు, నెమ్మాది బాలకృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తేరట్‌పల్లిలో కబడ్డీ, ముగ్గుల పోటీలు

చండూరు : గట్టుప్పల మండలం తేరట్‌పల్లి గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డీవైఎఫ్‌ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. సీపీఎం చండూరు మండల ప్రధాన కార్యదర్శి బొట్టు శివకుమార్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శులు ఆచ్చినశ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, పబ్బు మారయ్య, బండ ఆంజనేయులు, బిజిలి శివ, కట్ట రవితేజ, సాయికుమార్ పాల్గొన్నారు



కేతేపల్లి: భీమారంలో మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఉపసర్పంచ్ స్వప్న



మర్రిగూడ : ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డి



చిట్యాల : బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి, మనోజ్



నకిరేకల్‌లో చిన్నారికి పోస్తున్న భోగి పండ్లు



తిప్పర్తిలో ముగ్గులు వేస్తున్న మహిళలు



నల్లగొండలో రంగులు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ నల్లగొండ గ్రేటర్ సభ్యులు



నల్లగొండలో హరిదాసుకు బియ్యం దానం చేస్తున్న మహిళ



నల్లగొండ టూటౌన్ : భోగి వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



చిట్యాలలో మహిళలకు బహుమతులు అందజేస్తున్న చెరుపల్లి సీతారాములు

చిట్యాల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాలలో శనివారం ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ. డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షుడు పాలడుగు ప్రభావతి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, శీలా రాజయ్య, కందుల అనిత, మేడి సుగుణమ్మ, బొడ్డు లక్ష్మి, బద్దుల మమత పాల్గొన్నారు. అదేవిధంగా చిట్యాల పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ గోదుమగడ్డ పద్మజలందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మేకల శివ, ఇమ్మడి రాంబాబు, కర్నాటి వెంకన్న, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

క్రీడాపోటీల పరిశీలన



క్రీడాకారులకు నగదు అందజేస్తున్న ఎంపీటీసీ సిలివేరు విష్ణు

మర్రిగూడ : క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని దామెరభీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. శనివారం మర్రిగూడ మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన పరిశీలించి క్రీడా సామగ్రి కోసం జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి పంపిన రూ.10వేల నగదును ఆయన క్రీడాకారులకు అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, నాయకులు కృష్ణ, మునగాల నాగిరెడ్డి, ముత్తయ్య, జిల్లా రాజు, కాసరపు రత్నం, గౌరిగె రమేష్, అంబల్ల రవి, నడిమింటి జంగయ్య, కిశోర్, గిరి, శ్రీకాంత్, నర్సమ్మ, చెక్క శేఖర్, నాగరాజు, రాము, లింగయ్య, ప్రవీణ్, స్వామి, అశోక్ తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : ఆర్డీఓ



బహుమతులు అందజేస్తున్న ఆర్డీఓ

రామగిరి(నల్లగొండ): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నల్లగొండ ఆర్డీఓ జయచంద్రారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో తిప్పర్తిలో క్రికెట్ టోర్నమెంట్, అలాగే మండలంలో 10 గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి శనివారం బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు జన విజ్ఞాన వేదిక, ఈ తరం యూత్ అసోసియేషన్ ముందుకు వచ్చి క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ జెడ్పీటీసీ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యువత కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రొట్టెల రమేష్, మన్నెం భిక్షం, భీమగాని గణేష్, తుమ్మల పద్మ, ఊట్కూరు మధుసూదన్‌రెడ్డి, దండెంపల్లి సరోజ, లింగయ్య, గంటికంపు రమణయ్య, జంజరాల సైదులు, రాకేష్‌రెడ్డి, మైల సైదులు, సురేష్, గౌతమి, ఉమా, భిక్షం, నవీన్ పాల్గొన్నారు.

నాంపల్లిలో వాలీబాల్ పోటీలు



నాంపల్లిలో వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కైలాస్ నేత

నాంపల్లి : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్లో సౌరబ్ సేనా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గడ్డం శ్రీను, కోరె సాయిరాం, సతీష్, గాదెపాక శ్రీకాంత్, కోరె రవి, కోనేటి నరేష్, సాయి, కర్నె వెంకటయ్య, గడ్డం లవకుశ తదితరులు ఉన్నారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి



నల్లగొండలో క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న పిల్లి రామరాజుయాదవ్

నల్లగొండ రూరల్: యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ కోరారు. కతాల్‌గూడెంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో విజేతకు శనివారం రూ 40వేలు అందజేశారు. అదేవిధంగా ద్వితీయ బహుమతి కింద రూ.30 వేలు నాగం ఆస్పత్రి యాజమాన్యం అందజేయగా, మూడవ బహుమతి రూ.10 వేలు బీజేపీ నాయకుడు కంకణాల నాగిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో దినేష్ గౌడ్, సైదులు, రవికుమార్, వెంకన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని యడవల్లిలో ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికిగాను బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ శనివారం గ్రామస్తులకు రూ.1,00,116 విరాళం అందజేశారు. యడవెల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, షెటిల్, ముగ్గుల పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నరేష్, ధనరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ రూరల్ : మండలంలోని మేళ్లదుప్పలపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహానికి శనివారం బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ సుమన్, కోమటిరెడ్డి సుఖేందర్ రెడ్డి, ముత్యాల మహేష్ రెడ్డి, బోగరి అనిల్, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటా

నల్లగొండ రూరల్ : పేదలకు ఆర్‌కేఎస్ ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటానని బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. శనివారం కనగల్ మండలంలోని లింగోటం గ్రామానికి చెందిన గునాలపురి నాగయ్య దశదిన కర్మకు హాజరైన ఆయన నాగయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వజ్రం, నాగరాజు, ఉపేందర్, శంకర్, పరమేష్, కాశయ్య, జనార్దన్, నర్సింహ, రాములు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు



నల్లగొండలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో గోదాకల్యాణానికి హాజరైన భక్తులు

రామగిరి(నల్లగొండ) : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శనివారం రాత్రి శ్రీగోదారంగనాథుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణం జరిపించారు. కల్యాణ వేడుకలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ జయచంద్రారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రావు, పాలక మండలి సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పట్టువస్త్రాల సమర్పణ

శ్రీ గోదారంగనాథుల కల్యాణ సందర్భంగా స్వామిఅమ్మవార్లకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి- రమాదేవి దంపతులు నూతన పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఆలయ చైర్మన్ చకిలం వేణుగోపాలరావు తదితరులు ఉన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం శ్రీగోదారంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తోమాల సేవ, తిరుప్పావై ప్రవచనాలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భోనగిరి వెంకటేశ్వర్లు, కారంపూడి లక్ష్మీనారాయణచార్యులు ఉన్నారు. అదేవిధంగా పాలెం గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ వేడుకలకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ హాజరయ్యారు. వేడుకలలో ఆలయ ధర్మకర్త గండం రాజు కిషన్‌రావు, కళ్యాణ్‌కుమార్, సర్పంచ్ ఏళ్ల కవిత పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ దేవస్థానంలో పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం నిర్వహించారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి-రంగమన్నార్ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

మునుగోడు: మండలంలోని కిష్టాపురం, కొరటికల్ గ్రామాల్లో శనివారం గోదాదేవి, రుక్మిణి వేణుగోపాలస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చలమల్ల నర్సింహారెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ నందిపాటి రాధ, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, దేవాలయ చైర్మన్ సురిగి నర్సింహగౌడ్, మార్కెట్ ఉపాధ్యక్షుడు జాజుల అంజయ్యగౌడ్, ఉప సర్పంచ్ ఆకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న యువతులు



పానగల్లు వెంకటేశ్వరాలయంలో..



నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న వేంకటేశ్వర దేవాలయంలో భక్తులు



కట్టంగూర్ : లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో..



మునుగోడు : కొరటికల్‌లో కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

విజేతలకు బహుమతుల అందజేత



విజేతలకు బహుమతి అందజేస్తున్న నాగం ఫౌండేషన్ సభ్యులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాల్‌గూడలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతల కోసం నాగం ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి రూ.30 వేలు పంపించారు. ఈ మేరకు నాగం మల్టీస్పెషాలిటీ మేనేజర్ ఫకీరు మోహన్‌రెడ్డి క్రికెట్ విజేతలకు శనివారం ఈ నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో 11వ వార్డు సభ్యులు కంకణాల నాగిరెడ్డి, గడ్డం మహేష్ పాల్గొన్నారు.